సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
బుధవారం 24 జూలై 2024
పేజీలు : 10



# తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం వివక్ష

★ బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం ★ తెలంగాణ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి

రంగారెడ్డి జిల్లా, మేజర్ న్యూస్ ( జూలై 23) తెలంగాణ రాష్ట్రంపై కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం వివక్ష చూపుతోందని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ లోకసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ఎన్డీఏ సర్కారులో ఉన్న ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల కోసమే బడ్జెట్ పెట్టినట్లు ఉందని విమర్శించారు. వాళ్ల ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకే రెండు రాష్ట్రాలకు కేటాయింపులు చేశారని మండిపడ్డారు. విభజన చట్టం గురించి చాలాసార్లు ప్రస్తావించారు. కానీ తెలంగాణ అన్న పదం కూడా వాడలేదని ధ్వజమెత్తారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ నిధులు కేటాయించాలన్న అంశాలను మరిచారని, తెలంగాణకు రావాల్సిన నిధులపై ఊస ఎత్తకపోవడం బాధాకరమన్నారు మిగతా 2లో

### వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా, పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష

# విద్యుత్ సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహించొద్దు



వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 23): రైతులకు విద్యుత్ సదుపాయాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కొడంగల్‌లోని కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ కార్యాలయంలో వికారాబాద్ జిల్లాలో వ్యవసాయ రంగంలో విద్యుత్‌సరఫరా, పురోగతిపై విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాకు దరఖాస్తు చేసుకున్న రైతులకు నిర్ణీత గడువులోపు విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వాలన్నారు. రైతులు వేలాది రూపాయలు ఖర్చు చేసి బోర్లు వేసుకున్నప్పటికీ సుదీర్ఘకాలంగా విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యుత్ సబ్సీడి వచ్చిన రైతులకు సమాచారం అందించి పనులు వేగవంతంగా చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. రైతులు విద్యుత్ కనెక్షన్‌ల కోసం చేసుకున్న దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఆగస్టు 20లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న విద్యుత్ కనెక్షన్‌లపై అధికారులతో అడిగి తెలుసుకున్నారు. గృహజ్యోతి పథకం ద్వారా లబ్ధిదారులకు జీరో బిల్లు వస్తుందా, లేదా తెలుసుకొని అర్హులందరికీ పథకం వర్తించేలా చొరవ చూపాలని ఏఈలకు సూచించారు. మున్సిపల్, మండలాల్లో నిర్వహించే ప్రజావాణిలో అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. అంతకు ముందు నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి కలెక్టర్ కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ కింద చేపట్టిన పనులను పవర్ ప్రజెంటేషన్ ద్వారా వీక్షించారు. సమావేశంలో వికారాబాద్ ఇంచార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ సంజీవరెడ్డి, డీఈ సంజీవ్, కొడంగల్ ఏడీఈ నవీన్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజీనర్లు పాల్గొన్నారు.

# రైతుల రుణమాఫీ దేశానికే గర్వకారణం

– షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జులై 23) : కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రైతుల రుణమాఫీ దేశానికే గర్వకారణమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి షాద్‌నగర్ ఎమ్మెల్యే పాల్గొని బీజేపీ నేతల తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి కోట్ల రూపాయల రైతుల రుణాలను మాఫీ చేస్తుంటే ప్రజలు, రైతుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఎంపీలు బండి సంజయ్, డీకే అరుణ తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్లమెంట్‌లో బిల్లు పెడితే రాష్ట్రానికి నిధులు తీసుకురాలేని అసమర్థ స్థితిలో ఉన్న బీజేపీ ఎంపీలు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక అర్హతలను కోల్పోయారన్నారు. రేషన్‌కార్డు ఉంటేనే రుణమాఫీ జరుగుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అర్హులైన ప్రతి రైతుకు తప్పకుండా రూ. 2లక్షల రుణమాఫీ జరుగుతుందన్నారు. రాష్ట్రానికి కాంగ్రెస్ ఎంపీలు చేసింది, చేయబోయేది సైతం శూన్యమేనన్నారు. బీజేపీతో ఊదు కాలదు.. పీరు లేవదన్ని ఎద్దేవా చేశారు.

# ధరణి సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

★ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 23)ధరణి సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డీవో వాసు చంద్ర అన్నారు. మంగళవారం చౌడపూర్ తహశీల్దార్ కార్యాలయంలో ధరణి ఫైళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెండింగ్లో ఉన్న ధరణి ఫైళ్లను వెంటనే పరిష్కరిస్తూ జిల్లా అధికారులకు పంపించాలని సూచించారు. దరఖాస్తులను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ, నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రభులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాకరపట్టిన వర్షపునీటిలో ఫాగింగ్ చేస్తే ఫలితమేమిటి కమిషనర్ గారూ..!

- ▶▶ గుర్రంగుట్టకాలనీలో ప్రణాళికా లేమితో నివాసగృహాలకు ఎత్తులో నిర్మించిన సిసి రోడ్డు
- ▶▶ ఎత్తులో ఉన్న సిసిరోడ్డుతో వరదనీరు దిగువకు పారుదల లేక జలమయంగా అంతర్గత రోడ్లు
- ▶▶ సమస్య పరిష్కరించాలని నెలన్నర రోజుల కిందట కాలనీవాసులు చేసిన విన్నపం బుట్టదాఖలు
- ▶▶ దోమల స్వైరవిహారంతో అంటువ్యాధుల భయంలో అల్లాడుతున్న కాలనీవాసులు

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 23): ఆమనగల్లు మున్సిపాలిటి గుర్రంగుట్ట కాలనీ మొత్తంగా గత యేడాది మున్సిపాలిటి ఆధ్వర్యంలో ఒకే ఒక్క సిసి రోడ్డు నిర్మించారు. అదికూడ ప్రణాళికలోపంతో నివాసగృహాలకు ఎత్తులో నిర్మించడంతో ఇటీవల కురుస్తున్న ముసురు వర్షాలతో పాటు గత నెల రోజుల కిందట కురిసిన భారీ వర్షాలకు వర్షపునీరు దిగువకు పారుదల లేక ఈ సిసి రోడ్డుకు అనుసంధానంగా వున్న అంతర్గత రహదారులు పూర్తిగా జలమయంగా మారి కాలనీకి చెందిన చిన్నారులు మొదలు వాహనదారులు, పాదచారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నవి. కాగా మున్సిపాలిటి పరిధిలోని అన్ని వార్డుల మాధిరిగానే గుర్రం గుట్ట కాలనీవాసులు సైతం వివిధ రూపాలలో మున్సిపాలిటికి వేల రూపాయల చొప్పున పన్నులు చెల్లిస్తున్నాగాని తమకు మౌలిక వసతులైన రహదారి సౌకర్యం కల్పించంలో మున్సిపాలిటి కమీషనర్, పాలకవర్గం తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నట్లు కాలనీకి చెందిన పలువురు మహిళలు, కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు గత నెలలో కురిసిన భారీ వర్షాలకు నివాస గృహాలకు ఎత్తులో ఉన్న సిసి రోడ్డు మూలంగా అంతర్గత రోడ్డుపై వరదనీరు చేరి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడినటు, అంతర్గత రోడ్డుపై కనీసంగా మొర్రం మట్టితో చదునుచేయించి ఇబ్బందులు తీర్చాలని ఇదే కాలనీకి చెందిన ఓ వ్యక్తి గతనెల10వ తేదిన మున్సిపల్ కమీషనర్‌కు విన్నపించినప్పటికి తమ సమస్య పరిష్కారానికి నోచుకోలేదని కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాగా దాదాపు నెలన్నర రోజులుగా సిసి రోడ్డు పక్కన అంతర్గత రోడ్డులో నిలిచిన వరదనీరు ఇప్పటికే పాకరపట్టి తీవ్ర దుర్గంధం వెదజల్లుతుండగా ఈనెల 22న రాత్రి మున్సిపల్ సిబ్బంది పాకరపట్టిన వరదనీటిలో ఫాగింగ్ చేసినప్పటికి దోమల బెడద ఏమాత్రం తగ్గలేదని,



అదేవిధంగా మురుగుగుంటను తలపించేలా మారిన ఈనీటిలో పందులు చేరి దుర్గందం రేపుతున్నట్లు కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తమ సమస్య పరిష్కారానికి చొరవచూపాలని గుర్రంగుట్ట కాలనీవాసులు కోరుతున్నారు. కాగా ఈ విషయమై మంగళవారం మేజర్‌న్యూస్ ఆమనగల్లు మున్సిపల్ కమీషనర్ వసంతను ఫోన్ ద్వారా వివరణ కోరగా గుర్రంగుట్ట కాలనీలో సిసి రోడ్డు ఎత్తులో ఉండడం మూలంగా అంతర్గత రోడ్లపై వర్షపునీరు నిలుస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, కాలనీని సందర్శించి పరిష్కారానికి చర్యలు చేపడ్తామని తెలిపారు.

# మాడ్గుల మండలంలో శంఖుస్థాపనలకే పరిమితమైన బిటి రోడ్ల నిర్మాణం

- అసెంబ్లీ ఎన్నికలకోడ్‌కు ముందు ఆదరబాదరగా శంఖుస్థాపనలు చేసిన అప్పటి ఎమ్మెల్యే
- శిలాఫలకాలు ఏర్పాటుచేసి యేడాది పూర్తవుతున్నా నేటికి ప్రారంభించని బిటి నిర్మాణ పనులు
- ముసురు వర్షాలకు బురదమయంగా మారిన రహదారుల్లో ప్రజలు, వాహనదారుల అవస్థలు
- ఉన్నతాధికారులు వెంటనే బిటి రోడ్లను పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలంటున్న స్థానికులు


ముసురువర్షాలకు బురదమయంగా మారిన జర్పులతాండ రోడ్డు


నర్సంపల్లి చౌరాస్తాలో కాంట్రాక్టర్ కంకర పర్చి వదిలేయడంతో అసంపూర్తి పనులు


గోతులతో రాకపోకలకు ఇబ్బందిగా మారిన గిరిజన తాండ రహదారి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 23): మాడ్గుల మండలంలోని మారుమూల గ్రామాలు, తాండాల ప్రజల రాకపోకలకు వీలుగా గత ప్రభుత్వ హాయంలో ఎస్టీఎస్డీఫ్ నిధులు కోట్ల రూపాయలతో చేపట్టిన బిటిరోడ్ల నిర్మాణం శంఖుస్థాపనలకే పరిమితమైంది. 2023 అసెంబ్లీ ఎన్నికలకోడ్‌కు ముందు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 7కోట్ల2లక్షల రూపాయల ఎస్‌టిఎస్‌డిఎఫ్ నిధులను మంజూరుచేయడంతో అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ గత యేడాది జూలై 9న మాడ్గుల మండలం జర్పులతాండ, కూభ్యతాండ, పల్గుతాండ, నర్సంపల్లి గ్రామపంచాయతిల పరిధిలోని వివిధ తాండాల రహదారుల బిటి నిర్మాణానికి, అదే విధంగా అంతకుముందు మండల పరధిలోని కలకొండ, ఇర్విన్ గ్రామపంచాయతిల పరిధిలోని వివిధ తాండాల బిటిరోడ్ల నిర్మాణానికి ఆదర బాదరగా శంఖుస్థాపనలు చేసి శిలాఫలకాలు ఏర్పాటుచేయించినప్పటికి నేటికి ఒక్కరోడ్డు కూడ పూర్తికి నోచుకోలేదు. దీంతో ఇటీవల కురుస్తున్న ముసురు వర్షాలకు ఆయా తాండాల మట్టిరోడ్లు బురదమయంగా మారి స్థానికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బిటిరోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరై యేడాది గడుస్తున్నా బిటి నిర్మాణ పనులు చేపట్టకపోవడం వెనుక సంబంధితశాఖల అధికారుల అలసత్వమా లేక కాంట్రాక్టర్‌ల నిర్లక్ష్యమో అర్థం కావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా జర్పులతాండ గ్రామపంచాయతి పరిధిలోని దుబ్బతాండ ముఖద్వారంలో సుమారు 20 ఫీట్ల మేర కంకర పర్చగా, నర్సంపల్లి చౌరస్తా వద్ద తూర్పున జర్పులతాండ వైపు, పడమరన చెట్లగుట్టతాండ వైపు సుమారు 20 ఫీట్ల మేర సదరు రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్ కంకర పర్చి వదలేశారు. అదేవిధంగా జర్పులతాండ రోడ్డులో కొంతదూరం మట్టిరోడ్డును చదునుచేసి వదిలేశారు. ఇదిలా వుండగా ఆర్కపల్లి ముత్యాలమ్మ ఆలయం వద్ద పిడబ్లుడి రోడ్డు నుండి పల్గుతాండ గ్రామపంచాయతి పరిధిలోని పడమటితాండ వరకు ఎస్టీఎస్డీఎఫ్ 2022-23 ద్వారా ఒక కోటి 62లక్షల రూపాయల నిధులతో చేపట్టాల్సిన బిటిరోడ్డు, జర్పులతాండ గ్రామపంచాయతి పరిధిలోని మక్తతాండ నుండి నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని చెట్లగుట్టతాండ వయా జర్పులతాండ మీదుగా 90లక్షల ఎస్టీఎస్డీఎఫ్ నిధులతో చేపట్టాల్సిన బిటి రోడ్డుతో పాటు ఇర్విన్ నుండి గాంగ్యనగర్ తాండ వరకు 2కోట్ల 34లక్షల రూపాయలతో చేపట్టాల్సిన బిటిరోడ్డు, పిఆర్ రోడ్డు నుండి జర్పులతాండ వరకు ఒక కోటి 80లక్షల రూపాయలతో చేపట్టాల్సిన బిటిరోడ్డుతో వివిధ తాండాల బిటిరోడ్ల నిర్మాణ పనులు ప్రారంభానికి నోచుకోక శంఖుస్థాపనలకే పరిమితమయ్యాయి. ఇప్పటికైనా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపి సంబంధిత శాఖల ఉన్నతాధికారులపై ఒత్తిడి తెచ్చి మారుమూల గిరిజన తాండాలకు మంజూరైన బిటిరోడ్ల నిర్మాణాలను సత్వరమే పూర్తిచేయించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు, వివిధ తాండాల గిరిజన నేతలు కోరుతున్నారు.


గత యేడాది జూలైలో అప్పటి ఎమ్మెల్యేచే ఏర్పాటుచేయించిన శిలాఫలకం

## అభిషేక్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



యాచారం మేజర్ న్యూస్ ( జులై 23): ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన సంఘం నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి కి మలక్పేట్ తిరుమల హిల్స్ లో ఎంపిటిసి ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం నాయకులు గొరిగే హరీ, భరత్ రెడ్డి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ... తన నాన్న లాగే రాజకీయ లలో రాణించాలని కోరారు. భవిష్యత్తులో మంచి పదవి బాధ్యతలు స్వీకరించాలని వారు ఆశీర్వదించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు నిరంతరం అండగా ఉండి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 23):ఆషాడ మాస బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో యంగ్ ఇండియన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి తొట్టెల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## నీటి సమస్యలు రాకుండా చర్యలు : కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 23) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డులో నీటి సమస్యల పరిష్కారానికి అధికారుల సహకారం తీసుకుంటున్నామని మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి వెల్లడించారు. మంగళవారం వార్డు పరిధిలోని జలమండలి జీఎం మహేందర్‌నాయక్ పర్యటించారు. ఆయనతో పాటు కౌన్సిలర్ ఉషారాణి పాల్గొని స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యల వివరాలను వెల్లడించారు. ప్రధానంగా నీటి సరఫరాలో తలెత్తుతున్న ఇబ్బందులను ఆయనకు వివరించారు. ఈ మేరకు స్పందించిన మహేందర్ నాయక్ నీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని లైన్‌మెన్‌కు సూచించారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ.. మూడు రోజులకు ఒకసారి నీటి సరఫరా చేస్తున్నారని, దీని వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోజు విడిచి రోజు నీరు వచ్చేలా చూస్తే బాగుంటుందని ఆకాంక్షించారు. ఈ మేరకు స్పందించిన ఆయన రోజు విడిచి రోజు నీరు వచ్చేలా చొరవ చూపుతానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, వార్డు ఆఫీసర్ మంజుల, సూపర్‌వైజర్ జనార్దన్‌రెడ్డి , లైన్‌మెన్ వెంకటేష్, మహిళలు స్థానికులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం వివక్ష

***మొదటిపేజీ తరువాయి...*** కాళేశ్వరం, పాలమూరు జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించకపోవడం విచారకరమన్నారు. తెలంగాణలో కూడా హైదరాబాద్ మినహా అనేక జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, వెనుకబడిన జిల్లాలకు నిధులు కేటాయించడంలో కేంద్రం ఆలోచించకపోవడం ఏమిటని అన్నారు. విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన హామీల ప్రస్తావన లేకపోవడం దారుణమని మండిపడ్డారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలుగా గెలిచి, ఇద్దరు కేంద్ర మంత్రులు అయ్యారని , తెలంగాణ నుండి గెలిచిన ఎనిమిది మంది బిజెపి ఎంపీలు బడ్జెట్ పై నోరు మెదపక పోవడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణకు నరేంద్ర మోదీ మొండి చెయ్యి చూపించారని మండిపడ్డారు. ఏదేమైనా ఏమైనాప్పటికీ తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఖండిస్తున్నామని నరసింహారెడ్డి అన్నారు.

# మోకిలాలో గంజాయి కలకలం

**- మండలంలో రోజురోజుకు పెరిగిపోతున్న గంజాయి రవాణా**

**- పోలీసుల తనిఖీల్లో భారీగా పట్టుబడుతున్న గంజాయి**

శంకర్పల్లి మేజర్ న్యూస్( జూలై 23) శంకర్పల్లి మండలంలో రోజురోజుకు గంజాయి రవాణా పెరిగిపోతుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రోజున మోకిలా నుండి కొండాకల్ మార్గం లో పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు మోకిలా నుండి కొండకల్ మార్గంలో నడుచుకుంటూ వెళుతున్న సమయంలో వారి కదలికల అనుమానంతో వారిని తనిఖీ చేయగా అస్సాం రాష్ట్రానికి చెందిన ప్రాంజల్ గొగోయ్ (25) మరియు అదే రాష్ట్రానికి చెందిన అభినష్ దత్త(24) ల వద్ద 4.200 గ్రాముల గంజాయి పట్టుబడింది. పోలీసులు వారిని విచారించగా ఇట్టి గంజాయిని తాము కర్ణాటక రాష్ట్రానికి చెందిన జీవన్ కుమార్ వద్ద కొనుగోలు చేశామని, దీనిని మొకీల చుట్టుప్రక్కల పనిచేసే లేబర్లకు అమ్ముతామని తెలిపారు. పట్టుబడిన వారిలో ఒకరు బుల్కాపూర్ ఫామ్ హౌస్ లో సెక్యూరిటీగా పనిచేయగా, మరొకరు రాపిడ్ లో ప్రైవేట్ జాబు చేస్తున్నాడు. వీరి వద్ద రెండు మొబైల్ ఫోన్లతో పాటు చిన్న వేయింగ్ మిషన్ కూడా దొరికిందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని, నిందితులను రిమాండ్ కు పంపించినట్లు సిఐ వీరబాబు మరియు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.

## ఫిరంగి కాలువకు గండి... రైతులకు తీవ్ర ఇబ్బందులు

**అధికారుల నిర్లక్ష్యమే అంటున్న రైతులు**



శంకర్పల్లి మేజర్ న్యూస్( జూలై 23) ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో ఫిరంగి కాలువకు గండి పడిన సంఘటన శంకరపల్లి మండలం మోకిలా గ్రామంలో చోటుచేసుకుంది. మోకిలా గ్రామ పరిధిలోని ఫిరంగి కాలువలో గత రెండు నెలల క్రితం ఇరిగేషన్ అధికారులు ఫిరంగి కాలువలో పూడిక తీత పనులు చేపట్టారు. పూడిక తీత పనుల్లో ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. గత మూడు నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో రంగి కాలంలోకి భారీగా వరదరావడంతో కాలువకు గండి పడింది. కాలువకు గండి పడటతో పక్కన ఉన్న రైతు పొలాల్లోకి
భారీగా వరద నీరు తో పాటు డ్రైనేజీ నీరు పొలాల్లో నిండిపోయింది. గత కొన్ని రోజులుగా రైతులు వరి నాటేందుకు పొలాలను సిద్ధం చేయగా, కాలువ తెగిపోవడంతో తీవ్ర నష్టపోయామని రైతులు ఆవేదన
వ్యక్తం చేశారు. మోకిలా ప్రాంతంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ వెంచర్లల్లోకి మురికినీరు నిల్వ ఉండకూడదని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ డబ్బులతో అధికారులచే పనులు చేపట్టారని రైతులు తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం రైతులకు కనీసం సమాచారం ఇవ్వకుండా కాలువ సర్వే పనులు చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే తమ పంట పొలాలు నాశనం అయ్యాయని రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఇరిగేషన్ ఎఇ రాధికను వివరణ కోరగా కాలువ పూడిక తీత పనులు చేసేటప్పుడు రైతులు తమకు సహకరించకుండా, పొలాల వద్ద కాలువకు మట్టి పోయనీయలేదని అందువలన కాలువకు గండి పడిందని ఆమె తెలిపారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



పాఠశాలలను, వీధులను ఆకస్మీక తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి సైదులు

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జులై 23) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యతతో, సరిగ్గా వండి భోజనం అందించాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని ఉపాధ్యాయులను, వంట మనుషులను ప్రత్యేక అధికారి సైదులు హెచ్చరించారు. మంగళవారం శామీర్‌పేట మండలం బొమ్మరాశిపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి పాఠశాలలను మండల స్పెషలాఫీసర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సైదులు ఆకస్మీక తనిఖీ చేసి పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల్లో మధ్యాహ్న భోజనం సమయంలో స్పెషలాఫీసర్ తనిఖీ చేయగా విద్యార్థులకు పెట్టిన కూర నాణ్యతగా లేదని, విద్యార్థులు తినడం లేదని స్పష్టంగా, స్వయంగా స్పెషలాఫీసర్ తనిఖీలో తేలింది. విద్యార్థులు కూడా కూర సరిగ్గ చేసి పెట్టడం లేదని విద్యార్థులు స్వయంగా స్పెషలాఫీసర్కు పిర్యాదు చేశారు. దీంతో స్పెషలాఫీసర్ ఆ పాఠశాల ఉపాధ్యాయుల పై, వంట మనిషిపై తీవ్ర ఆగ్రహించారు. విద్యార్థులకు మంచిగా వండి నాణ్యతతో కూడిన భోజనాలు పెట్టాలని, మళ్ళీ ఇలాం టి సంఘటనలు పునరావృతం అవుతే కఠిన చర్యలు తీసుకుంటానని పాఠశాల ఉపాధ్యాయులను, వంట మనుషులను స్పెషలాఫీసర్ హెచ్చరించారు. మెను ప్రకారం ఖచ్చితంగా నాణ్యతతో కూడిన భోజన పెట్టాలని స్పెషలాఫీసర్ పాధ్యాయులకు వార్నింగ్ ఇచ్చారు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాల్లో కూడా స్పెషలాఫీసర్ విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఆ గ్రామ పరిధిలో నాటిన ప్లాంటేషన్ ను, నర్సరీని స్పెషలాఫీసర్ సం దర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆ గ్రామంలోని పలు వీధులను, పరిసరాల పరిశు భ్రతను స్పెషలాఫీసర్ క్షుణ్ణంగా పరిశీలించారు. వీధుల్లో, రోడ్లపై విచ్చల విడిగా చెత్త వేయరాదని, రోడ్ల పక్కన వర్షం నీరు, మురికి నీరు నిలువ ఉండకుండ చూడాలని పంచాయతీ కార్యదర్శిని స్పెషలాఫీసర్ ఆదేశించారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్ అయినందున గ్రామంలో శానిటేషన్ పనులు సక్రమం గా చేయాలని, నిర్లక్ష్యం చేస్తే ప్రజలు వ్యాదుల బారీన పడుతారని కార్యదర్శికి స్పెషలాఫీసర్ సూచించారు. శానిటేషన్ పనుల పట్ల ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన కఠినంగా వేటు వేస్తామని పంచాయతీ కార్యదర్శి, సిబ్బందికి స్పెషలాఫీసర్ వార్నింగ్ ఇచ్చారు. ఈ తనిఖీలో స్పెషలాఫీసర్ వెంట ఎంపీడీఓ మమతాబాయి, ఎంపీఓ సునీత, సిబ్బంది ఉన్నారు.



# అన్నోజిగూడ బస్తీ దవాఖానలో కలెక్టర్ ఆకస్మిత తనిఖీ

- బస్తీ దవఖానాల్లో ఔట్ పేషంట్‌ల శాతాన్ని పెంచాలి
- మురికివాడలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా, ప్రతినిధి/ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జులై 23)ః పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజగూడలోని బస్తీ దవాఖానాను కలెక్టర్ గౌతం పొట్రూ మంగళవారం అకస్మిత తనిఖీ చేశారు. బస్తీ దవాఖానాలోని సిబ్బంది వివరాలు, వైద్య సేవల గురించి, ఔట్ పేషెంటల వివారలను వైద్య సిబ్బంది, మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషంట్లతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలసుకున్నారు. ఎలాంటి సమస్యలున్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. బస్తీ దవఖానాను పేద ప్రజలకు ఉపయోగపడేలా ప్రచారం చేసి, ఔట్ పేషంట్ సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని, దానికి నమీప కాలనీలలో క్యాంప్లు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రఘునాధ్ స్వామిని ఆదేశించారు. సీజినల్ వ్యాదులు వ్యాపించకుండా రోగులకు వరిసరాల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత



పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అంతకు ముందు మున్సిపాలిటీలో అభివృద్ధి, పన్నుల వసులు తదితర వివరాలను చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కమిషనర్ వేమన్ రెడ్డిలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు కమర్షియల్ భవనాలు, వ్యాపారా సంస్థలు, విద్యా సంస్థలు ఆస్థి పన్నుల బకాయిలపై ఆరాతీశారు. పన్నుల నుండి వచ్చే వాటితోనే మున్సిపాలిటలో మౌలిక సదుపాయాల కల్పన సాధ్యమైతుందని, ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని, బాకాయిలు ఉన్న విద్యా సంస్థలకు, వ్యాపార సంస్థలకు నత్వరమే నోటీసులు అందించాలని, బకాయి వసులుకు తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ వేమన రెడ్డిని ఆదేశించారు. అనంతరం ప్రతాప్ సింగారం లోని ఆయుష్యాన్ ఆరోగ్య మందిర్, అంగన్వాడి సెంటర్లను, గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్ర రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లిపెద్ది వెంకట్రాంరెడ్డి, తహశిల్దార్ రజిని, పంచాయతీ కార్యదర్శి కవిత యాదవ్, వైద్యులు కౌశిక్, నగేష్, శ్రావ్య, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, కందుల కుమార్, బొక్క ప్రభాకర్ రెడ్డి, అధికారులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు బాధ్యతలను తీసుకోవాలి

- ఘట్‌కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జులై, 23): ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు బాధ్యతలను తీసుకోవాలని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. మున్సిపాలిటీ 9వ వార్డు పరిధిలోని ఈడబ్ల్యుఎస్ కాలనీ వివేకానంద కమ్యూనిటీ హాల్ గ్రౌండ్ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా వైస్ చైర్మన్ మాధవరెడ్డి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్యాన్ని నివారించి, పర్యావరణ పరిరక్షణలో ఎంతోగానో దోహదపడే మొక్కలను నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెట్లు లేకపోతే మానవజాతి మనుగడకే ముప్పువాటిల్లుతుందన్నారు. పిల్లలకు చిన్నతనం నుంచే మొక్కల పెంపకాన్ని ఒక అభిరుచిగా మలచాలని సూచించారు. ప్రతి ఇంటిలో మనిషికి ఒకటి చొప్పున మొక్కలు నాటి, బాధ్యతతో వాటిని సంరక్షించుచోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు అబ్బగోని మీనాగౌడ్, మైనారిటీ అధ్యక్షులు నజీర్, ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు బండారి రాందాస్, రాజాచారీ, లక్ష్మయ్య, కాలనీ వాసులు పాల్గొన్నారు.



మొక్కలను పంపిణీ చేస్తున్న వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి

# ఘట్కేసర్ ఏరియా ఆసుపత్రిలో సేవలను విస్తృతం చేయాలి

- ఈఎన్‌టి విభాగానికి ఓపి సేవలను పెంచాలి
- డయాలసిస్ విభాగాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చెల్ జిల్లా/ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (జూలై 23)ః ఘట్కేసర్ లోని ఏరియా ఆసుపత్రిలో పేషంట్లకు అందించే సేవలను మరింత విస్తృతం చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు. మంగళవారం కలెక్టర్ ఘట్కేసర్ ఏరియా ఆసుపత్రి ని సందర్శించి పేషంట్లకు అందించే సేవలను మరింత విస్తృతం చేయాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలో ఉన్న విభాగాలు పరిశీలించి వాటి పనితీరును డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిని తనిఖీ చేస్తూ రెండు ల్యాబ్ రిజిస్టర్లను ధృవీకరించి, సి హెచ్ సి ఘట్‌కేసర్ మరియు పి హెచ్ సి ఉప్పల్ లో ఈ ఎల్ ఐ ఎస్ ఏ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ గౌతం ఆదేశించారు. ఈ ఎన్ టి విభాగానికి ఓపి సేవలను పెంచాలని డాక్టర్లను సూచించారు. డెలివరీ పేషెంట్‌తో ఇంటరాక్ట్ అయ్యి, ఆమె ఆరోగ్యం , బర్త్ డోస్ టీకాల గురించి అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ విభాగాన్ని పరిశీలించి, సంబంధిత సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న రోగుల సంఖ్య గురించి ఆరా తీశారు. బ్లడ్ బ్యాంక్‌ని సందర్శించి స్టాక్ లభ్యతను తనిఖీ చేసారు. బ్లడ్ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టరు సూచించారు. మేల్, ఫీమెల్ వార్డులను సందర్శించి వైద్యులు అందించే సేవల గురించి పేషంట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ రఘునాథస్వామి, ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోట్యా నాయక్, మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, ఎంపీడీవో గీత రెడ్డి, ఎమ్మార్వో రజిని, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సోదరుడు తిరుపతిరెడ్డిని కలిసిన యువ నాయకుడు



తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (జులై 23)ః ఎల్‌కేఆర్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డిని తాండూర్ నియోజకవర్గ రేవంత్ అన్న మిత్రమండలి అధ్యక్షుడు లక్ష్మి కాంత్ రెడ్డి హైదరాబాదులోని ఆయన నివాసములో కలిశాడు. ఈ సందర్భంగా యువ నాయకుడు లక్ష్మి కాంత్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అన్ని వేళలా అండగా ఉంటామని సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి అభయమిచ్చినట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించేందుకు యువ కార్యకర్తలు నడుము బిగించాల్సిన అవసరం ఉందని సూచించారని చెప్పారు. ఈ కార్యకర్తలు ఏమాత్రం నిరుత్సాహ పడవద్దని ప్రభుత్వం మనదనే ధీమాతో కార్యకర్తలు బాధ్యతలను తీసుకోవాలని సూచించినట్లు చెప్పారు.

సూర్య

బుధవారం
24 జూలై 2024

# పాలకులు ఎందరు మారినా.. మా సమస్యలు తీరడం లేదు

- నర్సంపల్లి నుండి గిరికొత్తపల్లి మధ్య వాగులపై వంతెనలు నిర్మించాలని యేండ్ల కాలంగా కోరుతున్నా పట్టించుకునేవారు కరువయ్యారు
- నాగార్జునసాగర్ హైవే నుండి రమణంపల్లి, ఆర్కపల్లి, నర్సంపల్లి మీదుగా సిరుసనగండ్ల వరకు డబుల్‌రోడ్డును నిర్మించాలి
- నర్సంపల్లి వాగులపై చెక్‌డ్యామ్‌లతో కూడిన వంతెనలు నిర్మించి ఇబ్బందులు తీర్చాలి : బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు తుమ్మేటి వెంకట్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 23): పాలకులు ఎందరు మారినా మాడ్గుల మండలం నర్సంపల్లి, అందుగుల, ఆర్కపల్లి, కూభ్యతాండ, గిరికొత్తపల్లి గ్రామపంచాయతిల పరిధిలోని అనేక గ్రామాలు, తాండాల ప్రజల సమస్యలు తీరడం లేదని బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు, కిసాన్‌మోర్చా మెదక్ జిల్లా ఇంచార్జ్ తుమ్మేటి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. నర్సంపల్లి నుండి గిరికొత్తపల్లి మీదుగా ఇర్విన్ – చారగొండ డబుల్‌రోడ్డుకు రాకపోకలు సాగించేందుకు నర్సంపల్లి సమీపంలోని వాగులపై వంతెనలు నిర్మించి ఇబ్బందులు తీర్చాలని యేండ్ల కాలంగా మండల ప్రజలు కోరుతున్నా పట్టించుకునేవారు కరువయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు మంగళవారం నర్సంపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తుమ్మేటి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదలుకొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం వరకు అనేకమంది ఎమ్మెల్యేలు, ఎంపిలకు తమ సమస్యను ఏకరువు పెట్టినా పరిష్కారానికి చర్యలు చేపడ్తామని హామిలిచ్చి దాటవేశారే తప్ప ఏ నాయకుడు వాగులపై వంతెన నిర్మాణానికి చొరవచూపలేదన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు నర్సంపల్లి గ్రామానికి వచ్చిన బిజె పి ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి దృష్టికి వాగుల కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించగా తనను గెలిపిస్తే పదవీకాలం ముగిసేలోపు వంతెనల నిర్మాణాన్ని చేపడ్తానని గ్రామస్థులు బాండును లిఖితపూర్వకంగా ఇచ్చినట్లు ఆయన గుర్తుచేశారు. ప్రస్తుత కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తమ గ్రామ వాగును సందర్శించి ప్రజల ఇబ్బందులను పరిశీలించి వంతెనల నిర్మాణానికి చొరవచూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదే విధంగా హైద్రాబాద్ – నాగార్జునసాగర్ జాతీయ రహదారి నుండి మాడ్గుల మండలంలోని రమణంపల్లి, ఆర్కపల్లి, నర్సంపల్లి, గిరికొత్తపల్లి గ్రామాల మీదుగా ఇర్విన్ – చారగొండ రహదారిలోని సిరుసనగండ్ల కోదండ రామచంద్రస్వామి ఆలయం వరకు డబుల్‌రోడ్డు నిర్మించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ రహదారి నిర్మాణంలో భాగంగా నర్సంపల్లి వాగులో మహరాష్ట్రలో మాధిరిగా చెక్‌డ్యామ్‌లతో కూడిన వంతెనలు నిర్మిస్తే భూగర్భజలాలు పెరిగి ఈ ప్రాంత రైతులకు మేలు చేకూరడంతో పాటు రెండు జాతీయ రహదారులకు అనుసంధానంగా రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోయి ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకుంటుందని తుమ్మేటి వెంకట్‌రెడ్డి వివరించారు. అంతేగాకుండ మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలు, తాండాల రహదారులను మెరుగుపర్చేలా బిజెపి అధిష్టానం ద్వారా కేంద్ర మంత్రులు గంగాపురం కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్‌లతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించనున్నట్లు ఆయన వెల్లడించారు.

## నిరుపేదలు, మహిళలు, యువతకు పెద్దపీట వేసి కేంద్ర బడ్జెట్

★ బీజేపీ రంగారెడ్డి జిల్లా పంచాయితీ రాజ్ కన్వీనర్ సాధ మల్లారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 23): కేంద్రం ప్రవేశపెట్టి బడ్జెట్ నిరుపేదలు, మహిళలు, యువతకు అధిక ప్రాధాన్యం కల్పించారని రంగారెడ్డి జిల్లా బీజేపీ పంచాయితీ రాజ్ కన్వీనర్, మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన పత్రిక ప్రకటనలో తె లుపుతూ.... కేంద్రంలో 3వ సారి చారిత్రాత్మక విజయం సాధించిన ప్రధాని నరేంద్రమోడి నేతృత్వంలో ఏర్పడ్డ ఎన్‌డీఏ ప్రభుత్వంలో వరుసగా 7 వ సారి లోకసభలో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ దేశం సంక్షేమానికి పెద్దపీట వేసే విధంగా ఉందని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, మౌళిక సదుపాయాల నిర్మాణానికి రూ.2.66 లక్షల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. చిరువ్యాపారుల అభివృద్ధి కోసం ముద్రయోజన పథకం ద్వారా 10లక్షలు నుండి 20 లక్షల వరకు పెంచడం గర్వించదగ్గవిషమని మల్లారెడ్డి అన్నారు. యువత కోసం 5 పథకాలతో " పీఎం యోజన ప్యాకేజీ" ప్రకటించి దీనికోసం 2 లక్షల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. విద్యా, ఉపాధికల్పన, నైపుణ్య వృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని, డ్వాకా మహిళలకు ఋణాలను రెట్టింపు ఆవకాశం కల్పించారని పేర్కొన్నారు. విభజన చట్టం ప్రకారం తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం బడ్జెట్‌లో పెద్దపీట వేశారని తెలిపారు. కేంద్రంలో నరేంద్రమోడి ప్రభుత్వం వికసిత్ భారత్ వైపు అడుగులు వేస్తుందని మల్లారెడ్డి అన్నారు.

## పాఠశాల భవనం శిథిలా వ్యవస్థకు చేరుకుంది

### విద్యార్థులు భయంతో విద్యా అభ్యసన



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూలై 23) : మండల పరిధిలోని రామచెంద్రపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకే తరగతి గది ఉన్నప్పటికి అది కూడా వర్షాకాలం కారణంగా గోడలు పై కప్పు తడిసిపోయి పెచ్చులు ఊడిపోతుందని విద్యార్థులకు తరగతులు నిర్వహించడం కష్టంగా మారుతుంది అంటూ పాఠశాల ఉపాద్యాయులు మండల అధికారులకు పిర్యాదు చేశారు. పాఠశాల పెచ్చులు ఊడి ఎప్పుడు మీద పడుతుందో అని విద్యార్థులు ప్రతి రోజు భయంతో విద్యను నేర్చుకుంటున్నారు. ప్రత్యమ్నాయ మర్గాలు సూచించాలని కోరారు. దీనికి గతంలోపనిచేసిన ఎంపిడిఓ ఆంజనేయులు, ఎంఈఓ కిష్టారెడ్డి స్పందిస్తూ ప్రస్తుతం వర్షకాలం ఉన్న సమయంలో ప్రక్కనే పులుసు మామిడి ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదులలో బోదనలు నిర్వహించాలని, వర్షాలు తగ్గి పోయిన తర్వాత యథావిదిగా కొనసాగించాలని వారికి సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ప్రభుత్వ పాఠశాలను, గ్రామా అభివృద్ధి పనుల దృష్యా నిర్లక్ష్యం వహించారని గ్రామ ప్రజలు ఆరోపించారు. రామచెంద్రపురం ప్రభుత్వ పాఠశాలకు నూతన భవనం మంజూరయ్యేవిదంగా షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ కృషి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు పులుసుమామిడి మాజీ సర్పంచ్ షరీఫాబేగం జాంగీర్ వేడుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాల భవనం, కావలసిన వసతులు మంజూరు చేయాడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేయాలని ప్రజలు కోరారు.

# పంటల సాగులో రైతులు మెళుకువలు పాటించాలి

### – ఆమనగల్లు మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 23): పంటల సాగులో రైతులంతా మెళకువలు పాటించి ఎప్పటికప్పుడు వ్యవసాయశాఖ సలహాలు, సూచనలతో అధిక లాభాలు పొందాలని ఆమనగల్లు మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి కోరారు. వానాకాలం పంటల సాగులో భాగంగా మంగళవారం ఆమనగల్లు మండలం రాంనుంతల గ్రామశివారులో సాగుచేసిన వరి, పత్తి మొక్కజొన్న, జొన్న పంటలను ఆమె సందర్శించారు. ఈసందర్భంగా వరిపంటకు సంబంధించి నారుమడిలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరా నారుమడికి 2 కిలోల చొప్పున వాడటం వల్ల నాటిన తర్వాత 45రోజుల వరకు కాండం తొలుచుపురుగును అరికట్టవచ్చని రైతులకు వివరించారు. అంతేకాకుండా నాటేముందు కొనలు తుంచి నాటడం వల్ల కాండం తొలుచుపురుగు యొక్క గుడ్లు నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. రైతులంతా క్రమం తప్పకుండ పంటల సాగులో ఎప్పటికప్పుడు స్థానిక వ్యవసాయ విస్తరణాధికారిని గాని, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఆయా పంటలను ఏ.ఓ పరిశీలించిన సమయంలో ఆమె వెంట రైతులు వి. శంకర్, వి.సక్రు, బి శంకర్, డోలి పిప్లి, వ్యవసాయశాఖ ఏఇఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్ల మరమ్మతులతో ప్రమాదాలు నివారించవచ్చు...



మణికొండ, మేజర్ న్యూస్ (జులై 23): రోడ్ల మరమ్మత్తులతో ప్రమా దాలు నివారించ వచ్చని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ అన్నారు. మణికొండ మున్సిపల్‌లని 10వ వార్డులో సాయి చంద్రకాలనీలో గల బీరప్ప టెంపుల్ వద్ద మరియు అనేక వార్డులలో రోడ్లు దెబ్బ తినడం వల్ల మరమ్మత్తులు చేయడం జరిగిందని కమీషనర్ తెలిపారు. మిగిలిన వార్డులలో రెండు మూడు రోజులలో పనులు పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈఈ సంజయ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఎమ్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 23):ఆమనగల్లు పట్టణ సమీపంలోని సూర్యలక్ష్మి కాటన్‌మిల్లు ఆవరణలో మంగళవారం భారతీయ మజ్దూర్ సంఘ్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి నేనావత్ లక్యనాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ జెండాను సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్యనాయక్ మాట్లాడుతూ దశాబ్ధాల కాలంగా కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి భారతీయ మజ్దూర్ సంఘ్ నిర్విరామంగా ఉధ్యమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యలక్ష్మి కాటన్‌మిల్లు బిఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ యాదయ్య, శంకర్, సభ్యులు చందర్, పంతు, మల్లిక్, రాజు, అలివేలు, విజయ, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారావు, అప్పారావు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు

### కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 23) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఏడవ వార్డులో బోనాల ఉత్సవాలకు సర్వం సిద్ధం చేస్తున్నామని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్‌లో బోనాల ఉత్సవాలు పురస్కరించుకొని పద్మ శ్రీ హిల్స్ శ్రీపోచమ్మ తల్లి ఆలయం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రానున్న బోనాల ఉత్సవాల్లో అందరూ సంతోషంగా పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులు చేస్తున్నామని, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భవిష్య హైస్కూల్‌లో ఘనంగా బోనాల సంబరాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 23):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ భవిష్య హై స్కూల్ లో మంగళవారం బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు.పలువురు విద్యార్థులు,ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో హాజరు కాగా,మరికొందరు పోతరాజుల వేషాధారణలతో ఆకర్షణగా నిలిచారు.ఈ ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా జోగిని పావని,గజానంద్ డబ్బే పోతరాజు పాల్గొన్నారు. భవిష్య స్కూల్ నుండి ప్రారంభమైన బోనాలను పోతరాజుల విన్యాసాలు,ఆటపాటలతో పోచమ్మ దేవాలయం వరకు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో భవిష్య స్కూల్ కరస్పాండెంట్ రాఘువేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ శిల్ప,ఉపాధ్యాయులు విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలతలో మీసేవను తనిఖి చేసిన డిపిఓ

● అధిక డబ్బులు వసూలంటూ ఫిర్యాదు.

● తనిఖికి అదేశించినా కలెక్టర్



తనిఖి చేస్తున్న డిపిఓ

మర్పల్లి మేజర్‌న్యూస్ (జులై23)మర్పల్లి మండల కేఃద్రంలోని మీసేవలో కస్టమర్ల నుండి అధిక డబ్బులు చేస్తూన్నారనీ ఓ వ్యక్తి ప్రజావాణిలో కలెక్టరకు ఫిర్యాదు చేయడముతో కలెక్టర్‌ధర్యాప్తు చేయాలనీ జిల్లా డిపిఓను ఆదేశించడంతో డిపిఓ



కస్టమర్లతో వివరాలు సెకరిస్తున్న డిపిఓ మీ సేవలో అధిక డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్పవు

జయసుధ మంగళవారము తనిఖి చేశారు.ప్రభూత్వము నిర్ధేశించిన ధరలకే ఖాతాదారులనుండి డబ్బులు వసూలు చేయాలనీ అధిక ధరలు వసూలు చేస్తే చర్యలు తప్పవనీ డిపిఓ జయసుధ హెచ్చరించారు.మీసేవలో ప్రజలకు మర్యాద పూర్వకంగా వ్యవరించాలనీ ఆమే సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రాజమల్లయ్య,మర్పల్లి కార్యధర్శీ లక్ష్మీకాంత్‌ఆర్‌ఐ గోవర్ధన్‌రెడ్డి లు పాల్గోన్నారు.అనంతర కస్టమర్లతో వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# ముదిరాజ్ లను బిసి డి నుంచి బిసి ఏ లోకి మార్చాలి

● తహశీల్దార్ మురళీధర్‌కు వినతిపత్రం అందించిన ముదిరాజ్ సంఘం నాయకులు



వినతి పత్రం అందజేస్తున్న ముదిరాజ్ సంఘ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 23)ముదిరాజ్ కులస్తులను బిసి–ఏ లోకి మార్చాలని కోరుతూ కుల్కచర్ల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మురళీధర్ ను మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పలువురు సంఘం నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభయ హస్తంలో హామీ ఇచ్చిన విధంగా ముదిరాజ్ కులస్తులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ కులస్తులు ఆర్థికంగా అన్ని విధాలుగా వెనకబడి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల నాయకుడు గాదె మహిపాల్, ముజాహిద్ పూర్ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పోమాల అనంతయ్య, నియోజకవర్గ నాయకులు కాటన్ పల్లి మహిపాల్, కుస్మసముద్రం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మహమ్మదాబాద్ లాలు, ముదిరాజ్ సంఘం మండల నాయకులు కొండ ఆంజనేయులు, ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షుడు బోయిని భీమయ్య, విజయ్, పగిడాల నర్సింలు, తీగల రమేష్, వెన్నచెడ్ రాజు, బీసీ సంఘం గ్రామ ఇప్పాయిపల్లి చెన్నయ్య, బైరం చెన్నయ్య, బైరం వెంకటయ్య, మోత్కూరి శ్రీనివాసులు, పర్వతపురం శ్రీశైలం, చాపల తిరుపతి, శవుకు శ్రీనివాస్,గుడిసె చందు, నవాపేట్ మహేందర్, బైరం కేశవులు, కే.ధనుంజయ్, కోడిగ చంద్రమౌళి,జిల్లెల్ల అంజిలయ్య, లక్ష్మయ్య, కొత్తపేట శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన రైతులు



చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం.

పరిగి రూరల్ న్యూస్ (జులై 23)ః పరిగి మండల పరిధిలోని ఇబ్రహింపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రెండు లక్షల రుణ మాఫీని ప్రారంభించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి, ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన రైతన్నలతో కలిసి సంబరాలు నిర్వహించాలని తెలపడంతో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు కలిసి గ్రామ రైతులతో డప్పు చప్పులు, బ్యాండ్ మేళం తో ర్యాలీ నిర్వహించి అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది . ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఇంత వరకుఏ ప్రభుత్వం కూడా రుణమాఫీ చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయడం వల్ల చరిత్రలో మిగిలిపోతారు అని ఇది రైతుల ప్రభుత్వమని రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువస్తుందని తెలిపారు. అనంతరం రైతులకు మిఠాయి తినిపిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నిషేధిత భూసమస్యలు పరిష్కరించాలని అదనపు కలెక్టర్, ఆర్డీఓకి వినతి



వినతి పత్రం అందిస్తున్న రైతు సంఘాల నాయకుల్కు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 23)ః చౌడాపూర్ మండలంలో నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రానికి తనిఖీకి వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డీవో వాసు చందర్ కి, తహసిల్దార్ ప్రభులు కు మండల రైతు సంఘాల నాయకులు, రైతులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాందాస్ నాయక్, చౌడాపూర్ మండల అధ్యక్షుడు ఏల్పటి అశోక్ కుమార్, రైతులు యాదయ్య, సలీమ్, వెంకటయ్య గౌడ్, శేఖర్, వెంకట్, మక్త వెంకటపూర్ వెంకట్, సంటి యాదయ్య, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి సంరక్షించాలి

● ఎంపీడీవో రామకృష్ణ నాయక్



మొక్కలు నాటుతున్న ఎంపీడీవో

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 23)ః పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీవో రామకృష్ణ నాయక్ అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని పిరంపల్లి ప్రాథమిక పాఠశాలలో వన సంరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. మొక్కలను పెంచడం ద్వారా జీవకోటికి కావాల్సిన ఆక్సిజన్ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కరీం, పంచాయతీ కార్యదర్శి సంజీవ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య, ఉపాధి కులీలు పాల్గోన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ అందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

● ధన్యవాదాలు చెప్పిన బాధితులు



ఎల్ ఓ సీ అందిస్తున్న ఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (జూలై 23)ః తాండూరు పట్టణంలోని సాయి పూర్ లో నివసించే నమృత కుటుంబానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మంగళవారం నాడు రెండు లక్షల యాభై వేల రూపాయల విలువైన ఎల్‌ఓసినీ అందజేశారు. అనారోగ్యానికి గురై హైదరాబాద్ నగరంలోని నిమ్స్ లో చికిస్తా పొందుతున్నందున ప్రభుత్వం నుండి డబ్బులు మంజూరీ చేసి ఎల్ ఓ సీ నీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అందజేశారు. తమను అదుకున్నందున బాధితులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ధన్యవాదాలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం ప్రభుత్వం అండగా ఉంటుంది అని అన్నారు ఎంతో మందికి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.

## రైతులు పండించిన పంటలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి

● జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్



పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 23)ః రైతులు పండించిన పంటలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ అన్నారు. మంగళవారం చౌడాపూర్ మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామంలో ఆన్లైన్లో నమోదు చేసుకున్న రైతుల యొక్క పంటలను పరిశీలించారు. పత్తి, మొక్కజొన్న ఆయా పంటలను పరిశీలించి తగిన మోతాదులో తగిన విధంగా రసాయన ఎరువులు మరియు మందులు వాడుకోవాలని సూచించారు. అర్హులైన రైతులందరూ వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి రైతు భీమా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వనాథ్, రైతులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

● వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్



బోనాల వేడుకల్లో పాల్గొన్న చైర్‌పర్సన్ దంపతులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 23)ః ఆషాఢ మాసం బోనాల సందర్భంగా శివారెడ్డి పెట్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో వెంకటాపూర్ తాండలో నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమానికి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, కౌన్సిలర్ మొముల స్వాతి రాజ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రత్నారెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, పరశురాం నాయక్, మాలే లక్ష్మణ్, మొముల రాజ్ కుమార్, మల్లికార్జున్ గౌడ్, రవి నాయక్, సందీప్, రమేష్ నాయక్, బాబ్యా నాయక్, నరేందర్ నాయక్, స్థానిక నాయకులు, ప్రజలు, భక్తులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మురుగునీరు ఇంట్లోకి....జనం వీధిలోకి

- రెండు నెలలుగా కౌన్సిలర్ చెప్పినా స్పందించని అధికారులు
- రోగాల బారిన పడుతున్నామంటున్న జనాలు
- అవుట్ లైన్ ఉన్న ముందుకు నడవని పనులు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 23):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 18 వ వార్డులో మురుగునీరు ఇంట్లోకి చేరి జనం వీధిలోకి వెళ్లే పరిస్థితి నెలకొన్నది.రెండు నెలలుగా డ్రైనేజీ నీటితో ప్రజలు అవస్థలు పడుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు.డ్రైనేజీ మురుగునీరు ఆగడంతో దుర్వాసన చెంది, దోమలు, ఈగలు ఇండ్లలోకి చేరి ప్రజలు రోగాల బారిన పడుతున్నారంటున్నారు.స్థానిక కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ స్పందించి అధికారులకు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్ మాటలు సైతం లెక్కచేయని పరిస్థితిలో జల్ పల్లి మున్సిపల్ అధికారులు ఉన్నారంటున్నారు. ఈ విషయంపై కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ మంగళవారం 18వ వార్డులో పర్యటించి అక్కడున్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ. రెండు నెలల నుండి వార్డులో డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని అధికారులు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదన్నారు. అవుట్ లైన్ ఉన్న గుంతలు తొవ్వి వదిలేస్తున్నారు తప్ప సమస్యను పరిష్కరించడం లేదన్నారు.మున్సిపల్ కార్యాలయంలో గల్ఫర్ మిషన్, సిబ్బంది ఉన్న కాలనీలో మాత్రం డ్రైనేజీ సమస్య తీరడం లేదంటున్నారు. స్థానికంగా ఉన్న కౌన్సిలర్ మాటలు లెక్కచేయకుండా అధికారులు ఉన్నారంటే ఇక మామూలు జనం పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు.ఇకనైనా వెంటనే అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపాలని అక్కడి జనం కోరుతున్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్‌పోను విజయవంతం చేయాలి

★మండల ఫోటో వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పురుషోత్తం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 23): ఫోటో ట్రేడ్ క్స్పోపును విజయవంతం చేయాలని మండలం ఫోటో వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పురుషోత్తం ముదిరాజ్ పిలునిఇచ్చారు. మంగళవారం కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారి సూరజ్ కుమార్ చేతుల మీదుగా ఫోటో, వీడియోగ్రాఫర్లతో గోడపత్రిక విడుదల చేశారు. ఈసందర్భంగా పురోషోత్తం మాట్లాడుతూ... ఈ నెల 26,27,28 తేదిలలో ఎల్‌బి నగర్‌లో కేబీఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించడం జరుగుతుందని వివరించారు. సాంకేంతిక పరంగా వస్తున్న మార్పులను తెలుసుకుని ఎక్స్పోను విజయవంతం చేయాలన్నారు. మండలంలోని ఫోటో, వీడియో గ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఫోటో వీడియో గ్రాఫర్లు ప్రధానకార్యదర్శి హరిప్రసాద్, ఉపాధ్యక్షులు చందు గౌడ్, మాదవరెడ్డి, దేవిరెడ్డి రాకేష్ రెడ్డి, పంతం బాలకృష్ణ,జంగయ్య, లింగం,బాలు, శ్రీకాంత్, మహేందర్, మల్లేష్ పాల్గొన్నారు.

## మంచి నీటి సమస్యలు పరిష్కరించిన ఎమ్మెల్సీ



కొందుర్గు, మేజర్ న్యూస్ (జూలై 23) : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థుల కోసం మంచి నీటి సమస్య పరిష్కరించిన మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డిగారికి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ముట్పూర్ బిఆర్‌ఎస్ గ్రామ కమిటి అధ్యక్షులు ఆద్వర్యంలోబోరు మోటారును బిగించారు. జిల్లాపరిషత ఉన్నత పాఠశాల ఆవరణలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి సొంత నిధులతో బోరు వేయించి నీటి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల కోసం ఎళ్లవేళల కృషి చేస్తామని అన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు క్రమ శిక్షణతో చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, సందీప్, శ్రీకాంత్ గౌడ్, రవీందర్‌రెడ్డి, యాదయ్య, అలీమ్, రాజు,నరేందర్, అంజయ్య, తదితరులు పాల్గోన్నారు.

## భూసార పరీక్షల్లో మోడల్ స్కూల్‌కు మొదటి బహుమతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 23) ః తెలంగాణ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన అంకురం బిజినెస్ ఇనోవేటర్ ప్రోగ్రామ్ పైలెట్ ప్రాజెక్టు భూసార పరీక్షల్లో 35 పాఠశాలలు పాల్గొన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మూడు విభాగాల్లో జరిగిన భూసార పరీక్షలో చేవెళ్ల ఆదర్శ పాఠశాల మొదటి బహుమతి సాధించింది. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ టేనావతి మాట్లాడుతూ.... అంకురం బిజినెస్ ఇనోవేటర్ ప్రోగ్రామ్ పైలెట్ ప్రాజెక్టులో నిర్వహించిన భూసార పరీక్షల్లో చేవెళ్ల ఆదర్శ పాఠశాల మొదటి బహుమతి సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ బహుమతి తమకు ఎంతో ఆనందం అనిపించదన్నారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రామ్ ఉపాధ్యాయులు సుధీర, అనంత, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు టై, బెల్టులు అందజేత

★ బిజెపీ నాయకులు కారింగ్ రాజు గౌడ్



మంచాల, మేజర్ న్యూస్ (జులై 23) : మండలంలోని లోయపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 150 మంది విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన బిజెపీ నాయకులు కారింగ్ రాజు గౌడ్ తన సొంత ఖర్చుతో ఉచితంగా టై, బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇలాంటి చేయూత అందించడం అభినందనీయమని కొనియాడారు. గతంలో పాఠశాలకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపీ గ్రామ కన్వీనర్ మోర శ్రీశైలం, మాజీ కన్వీనర్ కర్నాటి సురేష్, బూత్ అద్యక్షులు చెరుకు జంగయ్య, కొప్పుల జనార్దన్, దోసపాటి కిరణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాధర్నాకు భవన నిర్మాణ కార్మికులు తరలిరావాలి : పానుగంటి పర్వతాలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 23) : భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వాతాలు అన్నారు. ఈ మేరకు డిమాండ్లను పరిష్కరించాలని ఈ నెల 26 న నగరంలోని ఇందిరా పార్కు వద్ద చేపట్టబోయే మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గండిపేట్ మండల పరిధిలోని ఆరె మైసమ్మ దేవాలయం వద్ద గల లేబర్ అడ్డ ఆవరణలో భవన నిర్మాణ కార్మికుల సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగర నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నా భవన నిర్మాణ కార్మికులకు ఇంటి స్థలాలు లేక అద్దె ఇళ్లల్లో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వారికి పక్కా గృహాలు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల అడ్డాలలో షెడ్ల నిర్మాణం చేసి మంచినీళ్లు, భోజన వసతి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా అడ్డ మీద లేబర్ అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యల పరిష్కారానికి ఇందిరాపార్కులో చేపట్టబోయే మహాధర్నాకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కాజ్యుక్రమంలో కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, అన్యపు ప్రభు, బాబు మియా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రోడ్డు అభివృద్ధి చైర్మెన్‌కు అభినందనలు



మంచాల, మేజర్ న్యూస్ (జులై 23) : తెలంగాణ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన మల్‌రెడ్డి రాంరెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్లను అభివృద్ధి చేసి పదవికి వన్నె తేవాలన్నారు. మండలంలోని రోడ్లకు అధిక నిధులు కేటాయించడానికి కృషి చేయాలని కోరారు. దానికి మల్‌రెడ్డి రాంరెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తనయుడు అభిషేక్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యకమంలో నాయకులు కావలి శ్రీనివాస్, చీమల జంగయ్య యాదవ్, బైరిక రమాకాంత్ రెడ్డి, మారగోని మాసయ్య గౌడ్, అంతటి రాజు గౌడ్, మార సురేష్, పాండాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.





సూపరింటెండెంట్‌గా వి.రవీందర్



సీనియర్ అసిస్టెంట్‌గా రమేష్

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 23) ః చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్‌గా వి.రవీందర్, సీనియర్ అసిస్టెంట్‌గా రమేష్ బదిలీపై వచ్చారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 23):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జల్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్,18వ వార్డు కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ.

# రైతు భీమా పథకానికి అర్హులైన రైతులు ధరకాస్తు చేసుకోవాలి

● కీసర మండల వ్యవసాయ అధికారిణి మాధవి లత



కీసర,మేజర్ న్యూస్(జులై,23): రైతు భీమా పథకానికి అర్హులైన రైతులను దరఖాస్తు చేసుకోవాలని కీసర మండల వ్యవసాయ అధికారిణి మాధవి లత సూచిస్తున్నారు. రైతులు దరఖాస్తులను ఆగస్ట్ 5వ తేదీ లోగా సమర్పించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భూముల క్రయవిక్రయాలు, ఇతర రూపాల్లో చేతులు మారిన రైతుల భూములకు సంబందించి జూన్ 28వ తేదీ లోగా పట్టా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులతో పాటు గతంలో రైతు భీమాకు దరఖాస్తు చేయని రైతులు కూడా కొత్తగా రైతుభీమాకు అర్హులన్నారు. రైతు భీమాలో మార్పుచేర్పులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని రైతు భీమాలో ఆధార్ నామిని చనిపోయినా, నామినిలో మార్పులు చేర్పులు చేయాల్సి ఉన్నా.. ఈ తరహా దరఖాస్తులకు జూలై 30వ, తేదీని తుది గడువుగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు ఈ మేరకు మార్గదర్శకాలు సైతం విడుదల చేసిందన్నారు. 1965 ఆగస్ట్ 14 నుంచి 2006 ఆగస్ట్ మధ్యలో పుట్టిన రైతులు కొత్త దరఖాస్తుకు అర్హులుగా గురించామని ఆధార్ కార్డులో 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు గల రైతులు మాత్రమే కొత్తగా రైతు భీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ దరఖాస్తులకు ఫారంలో పొందుపరిచిన అంశాలు నింపి, దానితో పాటు భూమి పాస్ బుక్, తహసీల్దారు డిజిటర్ సంతకం, డీఎస్ పేపర్ సహా రైతు ఆధార్ కార్డ్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ పత్రులు జత చేసి, రైతు స్వయంగా ఏఈఓలకు సమర్పించాలని ఆమె తెలిపారు. ఈ పథకం కింద ఏ కారణం చేతనైనా రైతు చనిపోతే.. బాధిత కుటుంబానికి 5 లక్షల రూపాయల భీమాను ప్రభుత్వం అందజేస్తుందని కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్త పథకాలతో పాటు గత ప్రభుత్వ పథకాలను కూడా కంటిన్యూ చేస్తోందన్నారు. ఈ నేపథ్యంలోనే రైతు భీమాకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందని దీంతో చాలా మంది రైతులకు లబ్ది చేకూరనుందని ఆమె మిడియాకు వివరించారు.

# జాతీయ మానవ హక్కులు, సామాజిక న్యాయ కమిషనర్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా మహమ్మద్ ఇబ్రహీం నియామకం



నియామక పత్రం అందుకుంటున్న ఇబ్రహీం అక్బర్.



ఇబ్రహీం అక్బర్ ఫైల్ ఫోటో

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 23) : జాతీయ మానవ హక్కులు, సామాజిక న్యాయ కమిషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లికి చెందిన మహమ్మద్ ఇబ్రహీం అక్బర్‌ను నియమించినట్లు జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ సుక్క డానియల్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణు మాధవ్‌తో కలసి నియామక పత్రం అందజేశారు. మహమ్మద్ ఇబ్రహీం సామాజిక సేవా రంగంలో చేస్తున్న సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు పేర్కొన్నారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షుడిగా నియామకమైన ఎండి.ఇబ్రహీం మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా నియమించిన పెద్దలందరికి ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. జాతీయ మానవ హక్కులు, సామాజిక న్యాయ కమిషన్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జితేందర్ సింగ్ రాణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ కె.వెంకన్న బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాల నాగరాజు, శ్రీనివాస్, యాదవ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు శీలం సరస్వతి, గ్రేటర్ హైదరాబాద్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కళ్యాణి, నాయకులు మహమ్మద్ యూసుఫ్, అంజన్ కుమార్ గౌడ్, ఎండి షబ్బీర్, సయ్యద్ జాఫర్, నిజాం ఖాన్, అంజద్ ఖాన్, ఎండి నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో బిసి కుల గణన వెంటనే ప్రారంభించాలి

● ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న కీసర మండల భాజాపా నేతలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భాజాపా నేతలు.

కీసర,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్రంలో బిసి కుల గణన వెంటనే ప్రారంభించాలని బిజేపి రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. వెనుకబడిన వర్గాలకు న్యాయం చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్‌రె డ్డి వెంటనే 23%ను 42%కు పెంచి బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. ఈ అంశంపై రాష్ట్ర భాజపా నాయకులు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి కీసర మండల భాజాపా నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బిసి డిక్లరేషన్ అయ్యాక స్థానిక ఎలక్షన్‌లకు వెళ్లాలని, నాడు కేసీఆర్ చేసిన విధంగానే ప్రస్తుతం రేవంత్ రెడ్డి చేస్తున్నారని దూయబట్టారు. మొదటి అసెంబ్లీలోనే బిసి సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేస్తామని, బిసిలలో ఉద్యోగం లేని యువతకు, ఉన్నత చదువుల నిమిత్తం వివిధ కులాల వారిగా10లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని ఎన్నికల ముందు కామారెడ్డిలో ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట తప్పితే తెలంగాణ ప్రజలు గోరీ కడతారనే మరచిపోవదని ఈ విషయంలో బిజెపి పార్టీ ఊరుకునే పరిస్తితి లేదని, న్యాయం చేసే వరకు పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కీసర మండల సీనియర్ భాజాపా నాయకులు మెట్టు కృష్ణ యాదవ్, కోల బాల్ రాజ్ యాదవ్, నల్ల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● టౌన్ సిఐ సంతోష్ కుమార్



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న టౌన్ సిఐ సంతోష్ కుమార్

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జులై 23)ః సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే, డయల్-100పై అవగాహన కలిగి ఉండాలని టౌన్ సిఐ సంతోష్ కుమార్ ప్రజలకు సూచించారు. మంగళవారం తాండూర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సంతోష్ కుమార్ మాట్లాడుతు.. సైబర్ నేరాల పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే, వెంటనే డయల్-100కు కాల్ చేయాలని చెప్పారు. అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే, మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, పోక్సో కేసుల పర్యవసానాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, రైతు లు భూమిని తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే సమయంలో మోసపోకుండా ఉండేందుకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై అవహగాహన కల్పించారు. కార్యక్రమంలో , పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా అద్భుతంగా ఉంది

● బీజెపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.వివేకానంద రెడ్డి



బీజెపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.వివేకానంద రెడ్డి

వికారాబాద్,మేజర్‌న్యూస్(జూలై 23)ఃకేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా అద్భుతంగా ఉందని బీజెపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.వివేకానంద రెడ్డి తెలిపారు.బడ్జెట్‌లో రైతులకు యువతకు చాలా ప్రాధాన్యం ఇచ్చారని ఆయన తెలిపారు.నిరుద్యోగ విషయంలో, పేదల విషయంలో ఈ బడ్జెట్ చాలా అద్భుతంగా ఉందన్నారు. మహిళలకు,వ్యాపారులకు మంచి ఆనందదా యకమైన పేదల గృహ నిర్మాణానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్ల నిర్మాణానికి అద్భుతమైన బడ్జెట్ అని అన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పిల్లల్లో పుట్టుకతో వచ్చే వ్యాధులపై అవగాహన



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జూలై 23): 18 సంవత్సరాల్లోపు పిల్లల్లో పుట్టుకతో వచ్చే వ్యాధుల పట్ల మంగళవారం బొంరాస్‌పేట్ పీహెచ్‌సీలో డిప్యూటీ డీయం అండ్ హెచ్‌వో రవీంద్రయాదవ్, వైద్యుడు హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బందికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. పిల్లల్లో పుట్టుకతో వచ్చే 25 రకాల వ్యాధుల గురించి వివరించారు. త్వరలోనే ఇంటింటి సర్వేతో పిల్లల్లో వ్యాధులను గుర్తించి జిల్లా స్థాయి ఆసుపత్రుల్లో చికిత్స చేయించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేశారు:

● ఘట్‌కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జులై, 23): కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. మంగళవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ నుండి 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని, ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికి తెలంగాణకు మొండి చేయి చూపించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా తెలంగాణను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఎన్ఆర్ఎస్‌సిని సందర్శించిన ఏయూ విద్యార్థులు




ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జులై, 23): వెంకటాపూర్ గ్రామంలోని అనురాగ్ యూనివర్సిటీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం ఆధ్వర్యంలో నగరంలోని జీడిమెట్ల నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్ఆర్ఎస్‌సి)-ఇస్రో ఇండస్ట్రియల్ విజిట్ నిర్వహించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ రంగంలో స్పేస్ టెక్నాలజీస్, రిమోట్ సెన్సింగ్‌పై అవగాహన కల్పించేందుకు పర్యటన ముఖ్యోద్ధేమని ప్రతినిధులు తెలిపారు. ఈ పర్యటనలో 171 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి, కన్వీనర్ డాక్టర్ ఎ.మల్లికార్జునరెడ్డి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా నిల్చిపోయిన జూనియర్ కళాశాల భవనాన్ని పూర్తిచేయాలి

● తహసీల్దార్‌కు పిడిఎస్‌యు నాయకుల వినతి




:ఆమనగల్లులో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న పిడిఎస్‌యు నాయకులు

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 23): ఆమనగల్లు మండల కేంద్రం సమీపంలో ఆమనగల్లు – మాడ్గుల ప్రధాన రహదారి పక్కన అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని వెంటనే పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పిడిఎస్‌యు విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు సంతోష్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల విద్యార్తులతో కలిసి పిడిఎస్‌యు నాయకులు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న జూనియర్ కళాశాల నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ లలితకు అందజేశారు. ఈసందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు సంతోష్ మాట్లాడుతూ ఆమనగల్లులో అసంపూర్తిగా నిలిచిన జూనియర్ కళాశాల భవన నిర్మాణ



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న పిడిఎస్‌యు విద్యార్థి సంఘం నాయకులు

పనులను సత్వరమే పూర్తిచేయించేలా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పేద, మధ్యతరగతివర్గాల విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరై యేండ్లు గడుస్తున్నా నేటికి కళాశాల భవన నిర్మాణ పనులు పూర్తి కావడంలేదని, భూ వివాదంతో కోర్టులో స్టే ఉందని, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఇదే ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవచూపి ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల అసంపూర్తి పనులు పూర్తి చేయించేలా చూడాలని, లేనిపక్షంలో కొత్త స్థలం కేటాయించి జూనియర్ కాళాశాల నిర్మించాలని సంతోష్ కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు విద్యార్థి సంఘం నాయకులు రాహుల్, అర్జున్, నితిన్, పవన్, రామ్, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో ఎరువులు విత్తనాలు

● జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్

● మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు



వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, దోమ మండల వ్యవసాయ అధికారిప్రభాకర్ రావు.

దోమ, మేజర్‌న్యూస్ (జులై 23)ః దోమ మండల రైతు వేదికలో రైతు నేస్తం ప్రోగ్రాంలో భాగంగా పత్తి పంటలో చీడ పీడల యాజమాన్యం గురించి శాస్త్రవేత్తలచే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, దోమ మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు పాల్గొని రైతులకు రుణమాఫీ గురించి రైతు భీమా పథకం గురించి వానకాలం పంటలో తీసుకోవాల్సిన యాజమాన్యం పద్ధతుల గురించి తెలిపారు. మండల పరిధిలోని బుదులాపూర్, దిస్సంపల్లి, మోత్కూర్, దాదాపూర్



అగ్రోస్ రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

తదితర గ్రామాల్లోని ఫెర్టిలేజర్ షాప్స్ తనికి చేసి రైతులకు అందుబాటులో ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని చెప్పారు. మండల పరిధిలోని రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు అన్నారు. దోమ మండల పరిధిలోని అగ్రోస్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రిజిష్టర్ లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతి రోజూ స్టాక్ వివరాలను నమోదు చేయాలన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, సకాలంలో విత్తనాలు విత్తుకుని దిగుబడులు సాధించాలని అన్నారు. పంటల సాగులో మెలకువలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు భాభ్య, కావ్య, రైతులు తదితరులుపాల్గొన్నారు.

# అందరం కలసి మత్తును చిత్తు చేద్దాం

● జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి



గంజాయిని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జులై 23)ః జిల్లాలో 31 గంజాయి కేసులలో 104 కేజీల 530 గ్రాముల పట్టుకొని సిజ్ చేసిన గంజాయిని వికారాబాద్ కోర్ట్ అదేశాల మేరకు కాల్చి వేయడ జరిగిందని జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ గ్రామంలో ఉన్న మెడికర్ ఎన్విరాన్మెంటల్ మేనేజ్మెంట్ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీలో గంజాయిని కాల్చివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ఎవ్వరు కూడా గంజాయి లేదా ఇతర మత్తుకు అలవాటు పడవదన్నారు. ముఖ్యంగా యువకులు చెడు లక్ష్యాలను కాకుండా మంచి లక్ష్యాలను ఎన్నుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితులలో కూడా మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని గంజాయి లాంటి మత్తు పదార్థాలు ముందు ఆనందాన్ని కల్గించిన చివరకు



గంజాయిని మిషన్‌లో కాల్చుతున్న దృశ్యం.

జీవితంలో విషాదన్నే మిగిలిస్తాయన్నారు. జిల్లాలోని ప్రజలు అందరు కూడా తమ కుటుంబాలలో ఎవ్వరు కూడా గంజాయి లాంటి మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని తెలిపారు. తల్లి తండ్రులు తమ పిల్లల అలవాట్లపైన దృష్టి పెట్టి మత్తు పదార్థాలు ఇతర చూడు వ్యసనాల జోలికి వెళ్లకుండా చూడాలని, పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున కూడా గంజాయి లాంటి మత్తు పదార్థాల రవాణా, వ్యాపారం, సేవించే వారిపైన దృష్టి పెట్టారు. ఎవరైనా మత్తు పదార్థాలకు లను ప్రోత్సహించిన, సేవించిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎవరికైనా మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని, మనం అందరం కలసి మన జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చుకొనుటకు మన వంతు బాధ్యతను పూర్తి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, వికారాబాద్, పరిగి, తాండూర్ డిఎస్పి అధికారులు, ఇన్స్పెక్టర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం చిన్న చూపు

● కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి రిక్త హస్తాలు

● జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్, ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 23): తెలంగాణ రాష్ట్రంపై కేంద్రంలో ఉన్న ఎన్‌డిఏ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని రంగారెడ్డి జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్, టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం లోకసభలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ తెలంగాణకు రిక్త హస్తాలు చూపారని విమర్శించారు. విభజన చట్టంలో భాగంగా రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వకుండా వివక్ష చూపడం దారుణమన్నారు. భయ్యారం ఉక్కు ప్యాక్టరీ, కాజీపేట్ రైల్వే కోచ్ పై ఊసెత్తకపోవడం బాధకర విషయమన్నారు. తెలంగాణ నుండి గెలిచిన ఎనిమిది మంది ఎంపీలలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న తెలంగాణ నిధులు తీసుకరావడంతో విఫలమ్యారని జంగారెడ్డి అన్నారు.

## సిఎం రిలిఫ్ పండ్‌తో ఎంతో ప్రయోజనం......



మణికొండ, మేజర్ న్యూస్(జులై 23)ః సిఎం రిలిఫ్ పండ్‌తో ఎంతో ప్రయోజనం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపల్ కి చెందిన భాదితులు పద్మజ రామ్మోహన్, సరస్వతిలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సిఎం. రిలిప్ పండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో భాదపడుతున్నవారికి ఇదోక మంచి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, మాజీ ఎంపిపి మల్లేష్, కౌన్సిలర్స్ బుద్ధోళ్ల శ్రీరాములు, శైలజ, నాయకులు బషీర్, ఏర్పుల కుమార్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటేందుకు బృంగీ కాలనీలో పర్యటించిన అదనపు ఇంచార్జి అదనపు కలెక్టర్ సుధీర్



స్థానిక కమీషనర్‌తో పార్కును పరిశీలిస్తున అదనపు కలెక్టర్.

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 23)ః జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో మొక్కలు నాటేందుకు గుంతలు తీయడం జరుగుతుందని జిల్లా స్థానిక సంస్థలు ఇంచార్జి అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు. వనమహోత్సవంలో భాగంగా వికారాబాద్ జిల్లాలో బృంగి కాలనీలో పర్యటించి స్థల నిర్దారణ చేసి గుంతలు తీసి 250 మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అదనపు కలెక్టర్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహమ్మద్ ఉన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 23): వికారాబాద్ జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డిని కొడంగల్ పట్టణానికి చెందిన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దస్తప్ప కలిశారు. మంగళవారం జిల్లా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు.



జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డితో డీవీయంసీ జిల్లా సభ్యుడు దస్తప్ప

# ప్రజలకు అవగాహన పెంచేందుకు..

● సామాజిక మాధ్యమాల ద్వారా మరింత చేరువగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ ● క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించిన కమిషనర్ సుధీర్ బాబు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 23)ః రాచకొండ పోలీస్ కమిషనరేట్ సామాజిక మాధ్యమాల అకౌంట్ల గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు,



వాటిని అందరికీ చేరువ చేసేందుకు సీపీ సుధీర్ బాబు., (ఐపిఎస్) క్యూఆర్ కోడ్ పోస్టర్లను నేరేడ్మెట్ లోని రాచకొండ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా, రాచకొండ పోలీస్ ఫేస్ బుక్ ఎక్స్ ఇన్స్ ట్రా గ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల అకౌంట్లు మరియు యూట్యూబ్ ఛానల్ నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రతీ పోలీస్ స్టేషన్ ఆవరణలో, రిసెప్షన్ లో రాచకొండ పోలీస్ క్యూఆర్ కోడ్ కలిగిన పోస్టర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలంతా ఈ క్యూఆర్ కోడ్ ను ఉపయోగించుకుని, తమ మొబైల్ ఫోన్లలో స్కాన్ చేయడం ద్వారా సంబంధిత రాచకొండ కమిషనరేట్ సోషల్ మీడియా అకౌంట్లకు సులభంగా చేరుకుని సబ్ స్క్రైబ్ చేసుకోవచ్చని, ఫాలో కావచ్చని తెలిపారు. కాలానికి అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న



టెక్నాలజీని ఉపయోగించుకుంటూ ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు, వారికి మెరుగైన సత్వర సేవలు అందించేందుకు, వారితో ప్రత్యక్ష సంబంధాలు పెంపొందించుకోవడానికి ఈ సోషల్ మీడియా అకౌంట్లు దోహదం చేస్తాయని సీపీ పేర్కొన్నారు. ప్రజల్లో రాచకొండ కమిషనరేట్ సోషల్ మీడియా అకౌంట్ల గురించి మరింత ప్రచారం కల్పిస్తామని, ప్రతీ ఒక్కరూ వాటిని ఫాలో కావాలని సూచించారు. వీటి ద్వారా ఎప్పటికప్పుడు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి పలు అవగాహన కార్యక్రమాల నిర్వహణ, సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడం, భారీ వర్షాలు, వరదలు, అగ్ని ప్రమాదాలు మరియు ఇతర సందర్భాల్లో విపత్తు నిర్వహణ సమాచారం అందించడం జరుగుతుంది అని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రాచకొండ వాట్సాప్ కంట్రోల్ నంబర్ 8712662111 ద్వారా కూడా బాధితులు ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీసీపీ యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్, డీసీపీ ఎల్ బి నగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డీసీపీ ఎస్బి కరుణాకర్, డీసీపీ అరవింద్ బాబు, , డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, ఐటి సెల్ ఏసిపి నరేందర్ గౌడ్, ఇన్స్పెక్టర్ లు సుధాకర్, గట్టు మల్లు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు సెగ్మెంట్‌లో భారీగా బెల్లం పట్టివేత

● ముగ్గురు అరెస్ట్, రిమాండ్ ● 5180 కిలోల బెల్లం తోపాటు వాహనం సీజ్ ● మెరుపు దాడులు చేసిన అబ్కారి పోలీసులు



పెద్ద మొత్తం లో స్వాధీనం చేసుకున్న బెల్లం

తాండూరు మేజర్ న్యూస్(జులై 23)ః వికారాబాద్ జిల్లా తాండూరు సెగ్మెంట్ లోని పెద్దేముల్ మండలం ఓంలా నాయక్ తండా ప్రాంతంలో మంగళవారం నాడు తాండూరు అబ్కారి పోలీసులు మెరుపు దాడులు చేశారు. కర్ణాటక రాష్ట్రం కుంచారం ప్రాంతం నుంచి బెల్లం ను తెచ్చి ఓంలా నాయక్ తండా ప్రాంతంలో విక్రయించడానికి పెట్టగా పోలీసులు దాడులు చేసి, 5180 కేజీల బెల్లం ను స్వాదినం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారు ఉపయోగించిన వాహనాన్ని కూడా సీజ్ చేశారు. నాటు సారా తయారీకి ఉపయోగించడానికి ఈ బెల్లం ను తరలించారు. ఎక్సయిజ్ టిడిఎఫ్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు పోలీసులు



అరెస్ట్ ఐన నిందితులు.

దాడులు చేశారు. నింధితులైన రాథోడ్ పాండు నాయక్, రాథోడ్ హోంసింగ్, రాథోడ్ సచిన్‌లను అరెస్ట్ చేశారు. గతంలో పాండు అనే వ్యక్తి ఇలాంటి నేరాలకు పాల్పడ్డాడని వారు గుర్తుచేశారు. ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆగస్ట్ 31 నాటికి రాష్ట్రంలో ఎక్కడ కూడా నాటు సారా తయారు కాకుండా, రవాణా చేయకుండా దాడులు నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉండడంతో ఆఫ్కారి శాఖ అధికారులు ముమ్మర దాడులకు స్వీకారం చుట్టారు. ఇందులో భాగంగా నిందితులు కర్ణాటక నుండి బెల్లంను తెస్తుండగా పట్టుకున్నారు. ఈ దాడుల్లో వికారాబాద్ జిల్లా ఎక్సయిజ్ సూపర్-ఇండెంట్ విజయ్ భాస్కర్ గౌడ్, ఏఈఎస్ శ్రీనివాస్ రెడ్డి,తాండూరు ఎక్సయిజ్ సిఐ గంగాధర్,టీడీఎఫ్ ఎస్.ఐ ప్రేమ్ కుమార్ తోపాటు ఎక్సయిజ్ సిబ్బంది పాల్గొన్నారు. పెద్ద ఎత్తున బెల్లం ను పట్టుకున్నందున పలువురిని ఎక్సయిజ్ కమిషనర్ శ్రీధర్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమల్ హాసన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ దశరథులు అభినందించారు.

# సబ్కా సాత్ సబ్కావికాస్ ఎక్కడ..?

● సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు రాజిరెడ్డి

దోమ, మేజర్‌న్యూస్ (జులై 23)ః తెలంగాణలో భారతీయ జనతా పార్టీ కి ఆశించిన ఫలితాలు వచ్చినా బడ్జెట్ కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగింది అని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ -2024 కేటాయింపుల్లో తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపడం ఈ ప్రాంత ప్రజలను విస్మరించడమే నని అన్నారు మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో యాభై శాతం మేర సీట్లు అందించినా రాష్ట్రంలో ఇతర పార్టీ అధికారంలో ఉన్నా సీఎం మంత్రులు కేంద్రం పెద్దలను రాష్ట్రానికి వస్తే రిసీవ్ చేసుకోవడం ఢిల్లీ వెళ్ళి నిధుల కేటాయింపుల విజ్ఞప్తులు చేస్తున్న కేంద్రం బడ్జెట్ లో నిధులు ఇవ్వకపోవడం ఈ ప్రాంత బీజేపీ ఎంపీ లను విస్మరించడమే నని రాజిరెడ్డి పేర్కొన్నారు. ఉత్తరాది రాష్ట్రాల పై చూపిస్తున్న ప్రేమ దక్షిణాది లోని తెలంగాణ పై కూడా చూయించలని అన్నారు. కేంద్రానికి పన్నుల రూపంలో తెలంగాణ నుండి వస్తున్న ఆదాయం అధికంగా ఉంటుంది అని ఇటివల కేంద్ర ప్రభుత్వ ఏ జెన్సిలే పేర్కొన్న విషయాన్ని గుర్తు చేస్తూ సబ్కా సాత్ సబ్కా వికాస్ నినాదం లో తెలంగాణను చేర్చాలని రాజిరెడ్డి కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీల నిర్వహణకు కూడ నిధుల కేటాయింపులో నిర్లక్షం వహిస్తున్నారని ఐ టి ఐ ఆర్ కారిడార్ కూడా ముందుకు సాగడం లేదన్నారు.



రాజిరెడ్డి

## మల్లు బ్రదర్స్‌తో బుయ్యని బ్రదర్ శ్రీనివాస్ రెడ్డి భేటీ

● అనేక అంశాలు ప్రస్తావన

తాండూరు మేజర్ న్యూస్ (జూలై 23)ః తాండూరు కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత మరియు ఆర్బీఓ ఎల్ ప్యాక్టరి యాజమాని అయిన బుయ్యనీ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం నాడు పలువురు ప్రభుత్వ పెద్దలను కలిశారు. ఇందులో భాగంగానే రాష్ట ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఆయన సోదరుడైన నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవినీ కలిశారు. హైదరాబాద్‌లోనీ వారి నివాసంలో శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి విస్సెస్ చెప్పారు. రాజకీయ అంశాలు, తాండూరు ప్రాంతం అభివృద్ధి గురించి చర్చించించినట్లు తెలుస్తోంది. నగరంలోని పలువురిని శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.



మల్లు బ్రదర్స్ ను కలిసిన శ్రీనివాస్ రెడ్డి

## ఉపాధ్యాయులు అర్షియకు సన్మానం



అర్షియను సన్మానిస్తున్న దృశ్యం

బషీరాబాద్ మేజర్ న్యూస్ (జులై 23)ః ఇందర్చేడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు అర్షియను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు షరీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ ఉద్యోగి జీవితంలో బదిలీలు తప్పనిసరి అని, ఎక్కడ పని చేసినా వారి సేవలు, జ్ఞాపకాలు మాత్రమే మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి కిరణ్, నాగరాజు, మోయిజ్, ఎస్ఎంసి చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన గ్రామ కార్యదర్శిలు

బషీరాబాద్ మేజర్ న్యూస్ (జులై 23)ః బషీరాబాద్ మండలంలోని పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసింది ఈ నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు బదిలీపై నూతనంగా వచ్చిన పంచాయతీ కార్యదర్శులు. నవాంద్గి,(కే స్వప్న) క్యాద్గిరా (బి శృతి) మాసన్ పల్లి ఎం (మాల అనసూయ) నవల్గా, (వెంకటప్ప) దామర్చేడ్ ( అంజుమ్) పర్వత్ పల్లి, (పి.మౌనిక,) హంక్యా నాయక్ తండా,(మహేశ్వరి) బాబు నాయక్ తండా, (సి హెచ్ జ్యోతి) గొట్టిగా కలన్, (దీప) ఈ సందర్భంగా బదిలీపై వచ్చిన పంచాయతీ కార్యదర్శులు పదవి బాధ్యతలు చేపట్టనున్నారు.




## గోమాత అంత్యక్రియల్లో పాల్గొన్న గ్రామస్తులు



మోమిన్ పెట్ మేజర్ న్యూస్ (జూలై 23)ః మండల పరిధిలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవుని గోమాత మంగళవారం మొరంగ పల్లి గ్రామంలో ఉదయం మృతి చెందిన సందర్భంగా గోమాత అంత్యక్రియలను నిర్వహించారు. మొరంగ పల్లి గ్రామంలో గ్రామస్తులు గోమాతను భజనలతో గోమాత అంతిమయాత్ర ట్రాక్టర్ వాహనంలో ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామ శివాలయం ఆవరణలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి ఒగ్గు మల్లయ్య, మాజీ సర్పంచ్ పి.శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మణెయ్య యాదవ్, యువజన సంఘాలు నాయకులు, గ్రామస్తులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వృక్ష సంపద పెంపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : మాజీ చైర్మెన్ రేఖాయాదగిరి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 23) : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నార్సింగి మున్సిపాలిటీ మాజీ చైర్మెన్ రేఖాయాదగిరి అన్నారు. మంగళవారం రెండవ వార్డులో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని మొక్కలు నాటాలన్నారు. వృక్ష సంపదను పెంపొందిస్తేనే మన పర్యావరణం బాగుంటుందన్నారు. భవిష్యత్తు తరాలకు మెరుగైన పర్యావరణాన్ని అందించాలంటే ఇప్పటి నుంచే వృక్ష సంపదకు పూనుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బక్కని సాయి, ప్రదీప్‌కుమార్, విక్రమ్, రాము, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 23):శ్రీరామ కాలనీలో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అమ్మవారి తొట్టెల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు.

## లోన్ ఫ్రాడ్ కేసులో నలుగురు ఘరానా మోసగాళ్ళను అరెస్టు చేసిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ధని ఇన్‌స్టంట్ పర్సనల్ లోన్ పేరిట దేశ వ్యాప్తంగా ఎంతో మంది అమాయకులనులంచి అందినంత డబ్బులు దండుకుని తప్పించుకుని తిరుగుతున్న నలుగురు ఘరానా మోసగాళ్లను నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసి,కటకటాలకు పంపించారు. ఈ కేసుకు సంబంధించి డి.సి.పి. తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..... బీహార్ రాష్ట్రానికి చెందిన మనీష్‌కుమార్(29),ఆకాష్‌కుమార్ (24),కుందన్‌కుమార్ (28),తెలంగాణ రాష్ట్రానికి చెందిన వెంకటేష్ మనిజ్ రాథోడ్ (21)లు కల్సి అమాయకులకు పర్సనల్ లోన్ ఇప్పిస్తాంటూ వారివద్ద ప్రొసెసింగ్ ఫీజుల పేరిట భారీగా డబ్బులు దండుకుని,వారిని నిండా ముంచివేసి,తప్పించుకుని తిరుగుతున్నారు. బహదూర్‌పురాకు చెందిన ఓ బాధితుడు ఈ ముఠా చేతిలో మోసపోవడంతో గత్యంతరం లేక, అతను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఈవిషయాన్ని సీరియస్‌గా తీసుకున్న నగర సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగి, బాధితులను నిండా మోసగించిన నలుగురిని అరెస్టుచేసి,వారివద్దనుంచి 11 మొబైల్ ఫోన్లు,రెండు ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ ముఠా సభ్యులమీద రాష్ట్రంలో 24 ఛీటింగ్ కేసులు నమోదుకాగా, దేశ వ్యాప్తంగా 401 కేసులు నమోదు అయినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ ఘరానా ముఠాను సైబర్ క్రైమ్ ఏ.సి.పి. శివ మారుతి పర్యవేక్షణలో, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ కె. మధుసూదన్‌రావు, ఎస్.ఐ. కె. సతీష్‌రెడ్డి,ఏ.ఎస్.ఐ. ఎన్.ఎస్.ఎస్.ప్రకాష్, పి.సి.లు బి. భాస్కర్,సిహెచ్. సునీల్, సంపత్‌లు పాల్గొని కేసును ఛేధించారు.

## ఆదర్శ బస్తీలో ఆలయం ముందు నిలిచిన మురుగునీరు

హిమాయత్ నగర్ ,మేనేజర్ న్యూస్ : ఆదర్శ బస్తీలోని అమ్మవారి ఆలయం ముందు నిలిచిన మురుగు నీటిని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి మంగళవారం తొలగించారు. బస్తీకి చెందిన చందు మరియు శ్రీహరిలు ముత్యాలమ్మ దేవాలయం ముందర ఎడతెరిపిలేని వర్షాలతో నిలిచిన మురుగు నీటి సమస్యను కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్ ఆదేశాల మేరకు జి. రామన్ గౌడ్ జిహెచ్ఎంసి డి ఈ ప్రవీణ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ రాములను పిలిపించి పరిస్థితిని వివరించారు. రానున్న బోనాల పండుగ నేపథ్యంలో అమ్మవారి దేవాలయం ముందర అపరిశుభ్ర వాతావరణము ఉంటే వేడుకలు నిర్వహించటం సాధ్యం కాదని వారికి తెలిపారు. దీంతో స్పందించిన అధికారులు కార్మికులతో కలిసి మురుగనీటిని తొలగించి అపరిశుభ్ర పరిస్థితులను చక్క దిద్దారు. ప్రతి ఏటా వర్షాకాలంలో మరుగు నీటి సమస్య పునరావృతం అవుతున్నందున దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు.

## తెలంగాణపై కేంద్రం మొండి వైఖరి వీడాలి

**- కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ అన్యాయం - మండల యూత్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్**



చేవెళ్ల, మేజర్ న్యూస్ (జూలై 23)కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు భారీగా నిధులు కేటాయిస్తుందని గంపెడు ఆశలు పెట్టుకుంటే చివరికి మొండి చేయి చూపించిందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మండల యూత్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రూ. 48 లక్షలు 21 వేల కోట్లతో కేంద్రం ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టిందని, ప్రభుత్వాన్ని కాపాడుకోవడం కోసం ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేసిందని మండిపడ్డారు. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణపై వివక్ష చూపడం ఎంతవరకు సమంజసమన్నారు. ఆర్థిక మంత్రి 2 గంటల ప్రసంగంలో కనీసం తెలంగాణ అనే పదం కూడా ఎత్తకపోవడం సిగ్గు చేటన్నారు. తెలంగాణకు ఒక్క జాతీయ ప్రాజెక్ట్ కూడా ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణపై కేంద్రం ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపించిందన్నారు.

## ఈనెల 25వ తేదినుంచి ఆగస్టు,15వరకు మెదడు వాపు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తొమ్మిది నెలలనుంచి 15సంవత్సరాలలోపు వయస్సులోగల పిల్లలందరికి మెదడు వాపు వ్యాధి నివారణ వ్యాక్సినేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జపనీస్ ఏన్సెఫలిటీస్ వ్యాక్సిన్‌పై మైనార్టీ మత పెద్దలు,ముఖ్య ప్రభాఆవశీలులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదడు వాపు వ్యాధి నివారణకు జూలై,25నుంచి ఆగస్టు,15వరకు క్యాంపెయిన్ మోడ్‌లో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలు,మదర్సాలు,ప్రతి అంగన్‌వాడి కేంద్రదంలో మెదడు వాపు వ్యాధి నివారణ టీకా వ్యాక్సిన్ కార్యక్రమం 100 శాతం చేపట్టాలని ఆయన చెప్పారు. జపనీస్ ఇన్ఫినిటీస్ ఏన్సెఫలిటీస్ టీకా వ్యాక్సిన్‌ను అంగన్‌వాడి కేంద్రాలు,యు.పి.హెచ్.సి.లో,బస్తీ దవాఖానాలు,కమ్యూనిటీ హాల్స్‌ల్లో 9నెలలనుంచి 15సంవత్సరాలలోపు పిల్లలకు ఈ టీకాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఏ.ఎన్.ఎం. టార్గెట్ ఇవ్వాలని,డి.ఎం.అండ్ హెచ్.ఓ.ను ఆదేశించడం జరిగిందని,మైనార్టీ ప్రాంతాల్లో ముస్లీం మత పెద్దలు పూర్తిగా సహకరించాలన్నారు. ఈ సమావేశంలో డి.ఎం. అండ్ హెచ్.ఓ. డా. వెంకట్,జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియాస్ అహ్మద్,జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. శ్రీనివాస్,మైనార్టీ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన కమిషనర్, మున్సిపల్ కౌన్సిలర్లు

దుందిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లో మిషన్ భగీరథ నూతన పైప్ లైన్ ను గత కొన్ని రోజులుగా నిర్మిస్తున్నారు. దాని వల్ల రోడ్డు పూర్తిగా పాడవడం జరిగింది. గ్రామంలో ప్రతి రోజు నిత్యం కొన్ని వందల స్కూల్ బస్సులు తిరగడం ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందికి గురికావడం జరుగుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ కౌన్సిలర్లు, డబ్ల్యూ ఎస్ ఎస్ బి అధికారులతో కలిసి గ్రామంలోని రోడ్లను కౌన్సిలర్లు పరిశీలించి వెంటనే నూతన రోడ్డును వేసేలా ప్రతిపాదించారు. భౌరంపేట్ లోని మల్లన్న గుడి వద్ద నుండి డిపిఎస్ స్కూల్ వరకు నూతన రోడ్డును నిర్మిస్తామని తెలియజేసారు.

## రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రికి కాంగ్రెస్ నాయకుల సత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 23): తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ్మను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు లంబాడహక్కుల పోరాటసమితి జాతీయ ఉపాధ్యక్షులు నేనావత్ బాలునాయక్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మారుమూల గ్రామీణ పేదలకు మెరుగైన వైద్యం అందించేలా ప్రత్యేక చొరవచూపాలని కోరుతూ మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆరోగ్యశాఖ మంత్రిని ఆయన చాంబర్‌లో కలిసి శాలువాలతో సత్కరించినట్లు ఆయన వివరించారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 23):ఆమనగల్లు మున్సిపాలిటి పరిధిలోని 6వ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మమాట – అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 3యేండ్ల లోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, ఐసిడిఎస్ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులు, గర్భిణీలు , బాలింతలకు అందించే పౌష్టికాహారంతో పాటు కేంద్రాలలో చిన్నారులకు ఆటా – పాటలతో కూడిన విద్య గురించి సూపర్‌వైజర్ పార్వతి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సెక్టార్ల సూపర్‌వైజర్లు శబరి, సరళ, తిరుమల, పద్మ, కవిత, బాలమణి, అంగన్‌వాడీ టీచర్లు తబిత, సంధ్య, రాజ్యలక్ష్మి, రజిత, నాగమణి, లక్ష్మి, స్వరూప, ఆయా కేంద్రాలకు చెందిన చిన్నారులు, వారి తల్లులు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూటీఎస్ సభ్యత్వ నమోదులో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు గోవర్ధన్‌యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 23) : ప్రభుత్వం వెంటనే జిల్లాలో ఉపాధ్యాయ పోస్టులను విద్యార్థులకు అనుగుణంగా రేష్నలైజేషన్ చేయాలని, బదిలీ అయిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు కన్నయ్య గారి గోవర్ధన్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా శాఖ సభ్యత్వ నమోదు చేసుకుందాం – సభ్యత్వ పక్షోత్సవాలను విజయవంతం చేద్దాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు జెడ్పీహెచ్‌ఎస్ మణికొండ, కేజీబీవీ బండ్లగూడ, గండిపేట్, జెడ్పీహెచ్‌ఎస్ నార్సింగి, జెడ్పీహెచ్‌ఎస్ హైదర్‌షాకోట్, బండ్లగూడ పాఠశాలల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ముందు ఉంచిన ఉపాధ్యాయులను డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ ఎల్లవేళలా పోరాడుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు మల్లేష్, నర్సింహులు, కార్యదర్శి శివరామ్, రాష్ట్ర బాధ్యులు మధుకర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, కవీందర్ తదితరులు పాల్గొన్నారు.